



# దక్షిణం వైపు వాటా

శృంగార కథా మాలిక

బానుప్రసాద్

రఘునాథ్‌కి తనమీద తనకే కోపం వచ్చింది. భార్య వద్దంటున్నా ఈ దక్షిణం వైపు వాటాలోకి అద్దెకు దిగినందుకు. 'ఒక ఇంట్లో ఎనిమిది వాటాలేమిటండీ బొత్తిగా. గదులుకూడా ఇరుగ్గా ఉన్నాయి' అని ఉమ అంటూనే ఉంది. 'ఇదైతే మా ఆఫీసుకి దగ్గర' అంటూ తనే ఒప్పించాడు పాపం పెళ్లయిన ఆరేళ్లలోనూ తన మాటకి భార్య ఎప్పుడూ ఎదురాడలేదు. తల ఊపింది.

కానీ ఇప్పుడు ఇల్లు ఖాళీ చేసి వెళిపోదామంటే మాత్రం తప్పకుండా ఎదిరిస్తుంది. 'చేరిన రెండు రోజుల్లోనే వెళ్ళిపోవడం ఎందుకండి? అని పోట్లాడుతుంది. తనేం సమాధానం చెప్పగలడు? 'నామాజీ ప్రియురాలు పడమటి వైపు వాటాలో వుంది' అని చెప్పగలడా?

'నిజానికి ఇల్లు చూడడానికి వచ్చినప్పుడు వనజ ఆ వాటాలో ఉందని తనకు తెలియదు' ఎలా తెలుస్తుంది? అద్దెకు దిగబోయే వాటా చూస్తాం, ఇంటాయన ఎలాటివాడని వాకబు చేస్తాం, అంతేకానీ ఇంటి పక్కవాళ్ళు ఎవరున్నారని చూడం, అందునా ఇన్ని వాటాలున్నప్పుడు.

చేరిన మరునటిరోజే ఉమ అంది– 'ఆ పడమటి వైపు వాటాలో ఉన్నావిడ మీ ఊళ్ళోనే చదువుకుందట కొంతకాలం' అని 'అలాగా, ఏ వీధిలో ఉండేవారట? వాళ్ల ఇంటిపేరేమిటి?' అంటూ ఉత్సాహంగా అడిగేడు. అడిగి చెప్తానంది ఉమ.

చెప్పనక్కర్లేకపోయింది మర్నాడు నూతి దగ్గర బట్టలుతుకుతూ వనజ కనపడేసరికి, ఆమెను చూడగానే గుండె ఆనందంతో నిండింది. పలకరించబోతుండగానే వెనకాల ఎవరిదో గొంతు వినబడింది. గుండె గతుక్కుమంది. తన బకెట్ నింపుకొని వచ్చేశాడు. ఇంటికొచ్చిపడగానే భయం వేసింది. వనజ తనను గుర్తు పట్టే ఉంటుంది. ఉమకు తన గురించి అన్నీ చెప్పేస్తుందేమో!

అయినా పరిచయం కాగానే అంత త్వరగా తన విషయాలన్నీ చెప్పేస్తుందా? ఆడవాళ్ల మధ్య పరిచయం చాలా త్వరగా కుదురుతుందంటారు. అంత త్వరగా తెగిపోతుందటకూడా. తెగే లోపుల వనజ తమ మధ్య జరిగినవి బడా బడా వాగేస్తే! ఆడవాళ్ల నోట్లో నువ్వు గింజ నానదనే సామెత ఎలాగూ ఉంది.

తన పాత కథ అంతా వింటే తనను ఇప్పటిదాకా గౌరవిస్తున్న ఉమ అసహ్యంచుకోవడం ఖాయం. వాళ్లిద్దరి మధ్యా స్నేహం కుదరకపోవడం మంచిది. ఒకే వయస్సువాళ్లు కాబట్టి కుదిరినా కుదరవచ్చు. అలా జరగకుండా చేయడం ఎలా?

ఉమ మర్నాడు చెప్పబోయింది– 'వాళ్లు ఫలానా'అని "ఏమో ఆ వీధిలో వాళ్లెవరూ నాకు తెలియదు. అయినా ఆ ఏరియా వాళ్ళు మహా డేంజరస్. దూరంగా ఉంటే మంచిది" అన్నాడు తను.

ఉమ అదోలా చూసింది. "పోనీ మగాళ్ళయితే రౌడీలనుకోవచ్చు. ఆడది ఈవిడ డేంజరస్ ఏమిటి?" అంది.

"ఏం, ఆడవాళ్లు డేంజరస్ కాకూడదా? చేతిలో కత్తీ, కర్రా అక్కర్లేదు. నాలుకతోనే కాపురాలు కూల్చేయచ్చు" అన్నాడు. తనకే అసమంజసంగా తోచి, మాటమార్చి "అన్నం పెట్టు ముందు" అన్నాడు.


మరుసటి రోజు "వనజ కులం వాళ్లు తిన్నవైన వాళ్లు కారు. వాళ్లతో మసిలితే చెడిపోవడం ఖాయం" అన్నాడు.

"మీకు కులాల పట్టింపేమీ లేదంటారు. ఇప్పటిదాకా ఏ కులం గురించీ ఇలా మాట్లాడలేదు. ఇప్పుడేమిటి ఇలా?" అని ఆశ్చర్యపడింది ఉమ.

"మిగతా ఏ కులం అయినా ఫర్వాలేదు. వీళ్లతోనే జాగ్రత్తగా ఉండాలి." ఉమ ఏదీ మాట్లాడలేదు.

రెండు రోజులు పోయాక ఉమ, వనజ ఇంట్లోంచి వస్తూ కనబడింది. తన గుండె జారింది. వనజ తన గురించి ఏమైనా చెప్తే ఉంటుందా? పెళ్లి చేసుకుంటానని ముందులో కబుర్లు చెప్పి తర్వాత చేసుకోలేనన్నందుకు తనను బాగా తిట్టిపోసింది. అప్పుడు ఆ కసి మనసులో అలాగే ఉండిపోయిందా? మొన్న మాతి దగ్గర తనని చూసినప్పుడు ఎలా ఫీలయి ఉంటుంది? కసి తీర్చుకునే అవకాశం వచ్చినందుకు సంతోషించి ఉంటుందా?

ఒకే, తన గురించి ఉమకు ఆమె చెప్తే, ఆమె గురించి ఆమె భర్తకు తనూ చెప్పగలడు. చెప్తే ఏమవుతుంది? అతను ఆమెను వదిలేయవచ్చు, లేకపోవచ్చు, నాలుగు తన్నవచ్చు, తర్వాత సర్దుకుపోవచ్చు. వనజ ఎలాటి పాట్లు పడినా తనకు మాత్రం కష్టాలు కలగక మానవు. మగాడికి వేరే వ్యాపకాలుంటాయి. భార్య గురించిన దుఃఖాన్ని మనస్సులో ఒక మూల తొక్కిపెట్టి ఉంచగలడు.




కానీ ఆడదాని విషయం అలాగ కాదు. రోజంతా దీని గురించే ఆలోచించి, బుర్ర పాడుచేసుకుని, భర్త జీవితాన్ని దుర్భరం చేయగలదు. భార్య పోరు తట్టుకుని నిలబడగలిగిన మొనగాడెవడు? ఎలాగైనా ఉమ, వనజ జోలికి పోకుండా ఉంటే బాగుండును. వనజ మంచిది కాదని ఉమకు చెబితే? నీతి తప్పిన ఆడవాళ్ళన్నా, మగవాళ్ళన్నా ఉమకు అసహ్యం. 'ఆవిడ నాకేసి వెకిలివేషాలేస్తోంది' అని చెబితే తప్పకుండా అసహ్యించుకుంటుంది. కానీ అలా చెప్పగానే తవెళ్లి వనజతో పోట్లాడితే? వనజకు కోపం వచ్చి 'మీ ఆయన ఎలాంటివాడో తెలుసా?' అంటూ కథంతా విప్పితే? వనజను అనవసరంగా రెచ్చగొట్టినట్టవుతుంది.

అసలు వనజ మనస్తత్వం ఇప్పుడెలా ఉందో? ఏకాంతంగా వెళ్లి మాట్లాడితే? ఏకాంతం కుదరడం అసాధ్యం. ఆమె భర్త సినిమా కంపెనీల తాలూకు మనిషి. ఎవరెవరో వస్తూ పోతూ ఉంటారు. ఇల్లంతా సందడిగా ఉంటుంది. అయినా వెళ్లి 'నా గురించి మా ఆవిడకు చెప్పకు సుమా' అంటే 'దొంగా ముక్కు కొరకవద్దు' అని చెప్పినట్టవుతుంది. ఒకవేళ వాళ్ళ ఆర్థిక స్థితి బాగుండకపోతే తనను బ్లాక్ మెయిల్ కూడా చేయవచ్చు. వనజలో ఇదివరకటి ధైర్యమే ఉండి ఉంటే బ్లాక్‌మెయిల్ చేయడానికి కూడా జంకదు.

* * *

వనజ భలే ధైర్యవంతురాలు. ఆడవాళ్ళలో ఆటలాడేవాళ్లే తక్కువగా వుండే రోజుల్లో తను టెన్నిస్ ఆడేది లాగూ, చొక్కా వేసుకుని. కాలేజీలో ఛాంపియన్ కూడా. తను హాస్టల్లో వుండేవాడు. వనజ కంటె రెండేళ్ళ సీనియర్. తనే ఆమెను కోచ్ చేసేవాడు. తెల్లలాగూ, చొక్కా వేసుకుని ఇద్దరు ఆడుతూంటే చూసేవాళ్లే ముచ్చటపడేవారు. బాగా చీకటి పడేదాకా ఉండి, బట్టలు మార్చుకుని పంజాబీ డ్రెస్ వేసుకుని సైకిల్ మీద ఇంటికెళ్ళిపోయేది. తను హాస్టల్ దారి పట్టేవాడు మౌనంగా. తనకు బిడియం ఎక్కువ కాబట్టి ఆమెను నిలిపి కబుర్లు చెప్దామంటే భయం.

ఓ రోజు చీకటిపడేదాకా టెన్నిస్ ఆడారు. గేమ్స్ టీచర్ గేమ్స్ రూమ్ తన కప్పచెప్పి వెళ్ళిపోయాడు. మిగతా ఆటగాళ్ళు కూడా ఒకరొకరూ వెళ్ళిపోయారు. తామిద్దరమే ఆడుతున్నారు. ఆట పోటాపోటీగా సాగుతున్నది. వనజ కొట్టిన షాటుకి టెన్నిస్ బాల్ దూరంగా చీకట్లో పడింది. వెళ్లి వెతికాడు. ఆమె కూడా వచ్చి వెతకసాగింది. బాల్ దొరికినట్టుంది. షర్టులో పడేసుకుని చేతులు కట్టుకుని నిలుచుంది తను అది గమనించలేదు. ఇంకో అయిదు నిమిషాల పాటు వెతికి అనుమానం వచ్చి తలెత్తి చూస్తే ఫక్కున నవ్వింది.

"బంతికేసే గాని ఇంతికేసి చూడకపోతే ఎలా?" అంది. బంతి తన కంటబడింది. "భలేవారే, అలా దాచేస్తే ఎలా?" అన్నాడు.

"బంతి ఎక్కడుందో కనిపెట్టారా?" అంది.

"ఆ మాత్రం తేడా తెలియదనుకొన్నారా?"

"ఏమోలెండి, మీ వాలకం చూస్తే ఏమీ తెలియనట్టుంటారు" అంటూ బంతి తీసి కోర్టులోకి విసిరేసి నేప్‌కిన్‌తో ముఖం తుడుచుకుని చెట్లకేసి నడిచింది. తనూ వెంట నడిచాడు.

పెద్ద చెట్టుకు ఆనుకుని, చేతులు విరుచుకుని నిలబడింది. దూరంగా ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఇద్దరు ముగ్గురు కబుర్లు చెప్పకుంటున్నారు. ఇటువైపు హాస్టల్‌కెళ్లే దారి నిర్మానుష్యంగా వుంది. లైట్ల కాంతి చెట్టుకొమ్మల్లో చిక్కడిపోయింది. వనజ తెల్ల లాగూ, చొక్కాలో మెరుస్తోంది. పెర్‌ఫెక్ట్ అథ్లెటిక్ బాడీ. ముఖం మీద చీకటి వెలుగులు దోబూచులాడుతున్నాయి.

"వనజ అంటే పేరుకు తగ్గట్టుగా వనకన్యలా ఉన్నారు" అన్నాడు తను.

"ఇంకా ఎలా ఉన్నాను?" అంది సంభాషణ పొడిగించమన్నట్టు.

తనకేం మాట్లాడాలో తెలియలేదు. కొంచెం ఆగి "ఆటల్లో అంత స్కిల్ ఉంది కదా, గేమ్ ఆఫ్ లవ్ అంటే బెదిరిపోతారేం?" అందామె తనే.

ఆమెకేసి తదేకంగా చూసేడు. చెయ్యి ఆమె పక్కగా చెట్టుకాన్చి దగ్గరగా నిలబడ్డాడు. "ఏమో" అన్నాడు నోరు పెగల్చుకుని.

తన శరీరాన్నంతా కళ్ళతో తడిమి చూసింది. "మీ టైలర్‌కు చెప్పి మీ లాగూలు స్ట్రాంగ్ కుట్టించుకోండి" అంది కాస్త చిరునవ్వుతో. తను సిగ్గుపడి తల వంచుకున్నాడు.

"కాస్త ఆ కొమ్మ ఎక్కిస్తారా?" అంది కాసేపటికి. నడుం పట్టుకుని సునాయాసంగా ఎత్తి కొమ్మమీద కూచోబెట్టి దగ్గరగా నిలబడ్డాడు. కాళ్ళు రెండూ తన భుజాల మీద వేసి దగ్గరకు లాక్కుని "నువ్వు రఘువి కాదు, నా నాథుడివి" అంటూ తలవంచి ముద్దుపెట్టుకుంది. తన చేతులు ఆమెను చుట్టివేశాయి. ముద్దుపెట్టడం ఆపి "నన్ను కిందకు లాగే బదులు నువ్వే పైకి రాకూడదూ" అంది. "టార్జాన్ మోడలా?"

"అవును నువ్వు టార్జాన్‌వి. నేను జేన్‌వి. అన్నీ నేనే నేర్పాలి"

తాను కొమ్మ ఎక్కే లోపల ఆమె కొమ్మమీద నడుం వాల్చి పడుకుంది. తను ఆమె మీద వాలేడు. తను బిగి కౌగిలిన ఓపలేక కొమ్మ ఫెళఫెళ మంటూ విరిగి ఒరిగిపోయింది. 'ఎవడ్రా, అక్కడ పిల్లలు' అంటూ హాస్టల్ వాచ్‌మెన్ కేక వినబడింది. హాస్టల్ నుంచి మెస్‌కి రాబోయే కుర్రాళ్ళు ఇటు రాబోయేరు.

ఇద్దరూ పరిగెట్టి టెన్నిస్ కోర్టు లైట్లు ఆర్పేసి గేమ్స్ రూమ్‌లో దూరాల్సి వచ్చింది. "చీకటి కదా. గదిలో దేన్నో తన్నేసి కిందపడితే పళ్ళు విరుగుతాయి. ఇక్కడే ఉందాం" అంది వనజ. ఇద్దరూ అదుముకుని ఉండడంతో ఆమె శరీరమంతా తన చేతికి పరిచయమయింది. తన శరీరం ఆమె చేతికి కూడా. హాస్టలు రోడ్డు మీద వెళ్ళే స్కూటర్ లైటు కాంతి రూమ్లో టేబుల్ని చూపించింది. అదే తన జీవితంలో మొదటి పూలపాన్పు అయింది.

తను సిగ్గుపడి మర్నాడు కాంటీన్‌లో ఆమె కనబడినా పలకరించలేదు. తనే మాట్లాడింది. వెడుతూ వెడుతూ అప్పట్లో కాలేజీలో అందరూ పాడే పాటలో ఓ చరణం– 'ఇఫ్ యూ వాంట్ టు కోర్ట్ మీ డార్లింగ్, కమ్ టూ టెన్నిస్ కోర్ట్' అని హమ్ చేస్తూ వెళ్ళింది.

సాయంత్రం వేరేవాళ్ళు ఆడుతూంటే తామిద్దరూ ముందు రోజు రాత్రి చెట్టు దగ్గరికి వెళ్ళారు. జనం పల్చగా ఉన్నారు. తనకి తెగింపు వచ్చింది. చెట్టు బోదెకు ఆమెను నొక్కిపెట్టి గట్టిగా కౌగలించుకుని ముద్దుపెట్టాడు. వనజ చిరునవ్వు నవ్వుతూ "మన ప్రతాపానికి చెట్టు పడిపోతుందేమో, ఇక్కడొద్దు కానీ రేపు క్లాసులెగ్గొట్టి లంకల్లోకి పోదాం. నా సైకిలుందిగా" అంది.

"అమ్మో రేపు ఫిజిక్స్ ప్రాక్టికల్స్" అన్నాడతను.

"రేపు ఫిజిక్స్ ప్రాక్టికల్స్ మాని ఫిజియాలజీ ప్రాక్టికల్స్ చేయవా నాథా, సూర్యకాంతిలో, కృష్ణా నదిలో సఖి నగ్నశరీరము ఎటులుంటునో పరీక్షించుము" అంది నాటక ఫక్కీలో.

తనూ ఏదో కొంటెగా అనాలనుకున్నాడు. "ఇలా ఓ మెతుకు పట్టి చూస్తేనా చాలు, నువ్వు టెన్నిస్ ప్లేయర్‌వని ఈజీగా తెలుస్తుంది" అన్నాడు.

"అలాగా, నువ్వు మంచి బ్యాట్స్‌మన్ వని కూడా తెలుస్తుందిలే"

ఇదీ అర్థం కాలేదు. "అలా ఎలా తెలుస్తుంది?"

"నా తలకాయ" అంటూ నుదురు కొట్టుకోబోయింది. బ్యాలెన్స్

# నాకు తెలియదు



వంశోద్ధారకుడు పుట్టాలని వెయ్యిన్నొక్క దేవుళ్ళని మొక్కుకుని, వద్దన్నా వందలు, వేల నదీస్నానాలు, సముద్ర స్నానాలు చేశాక కడుపుపండిన తల్లిని.

అప్పుడే కేకవేసి, ఈ ప్రంచంలోకి అడుగుపెట్టిన బిడ్డ యీ పాడు ప్రపంచంలో జీవించడం యిష్టం లేక తల్లిపొత్తిళ్ళను చేరకమునుపే మళ్ళీ పైలోకాలకు కదిలిపోతే, 'ప్చ్! పాపం! పుట్టగానే యీ లోకాన్ని వదిలి వెళ్ళాడు' అంటారు.

వంశోద్ధారకుడు పుట్టి పెరిగి యోగ్యుడయిన వయస్సులో చచ్చిపోతే, 'అయ్యో! పాపం! ఆ తల్లిదండ్రులకు ఎంత కష్టమొచ్చింది' అంటారు.

యుక్తవయస్సు వచ్చాక పెళ్ళి చేసుకుని పిల్లా పాపలతో ఉన్నవాడు అనుకోకుండా ఏ యాక్సిడెంట్‌లోనో ప్రాణాలు విడిస్తే 'అయ్యో! ఎంతపని జరిగింది! పెళ్ళాం పిల్లలను ఒంటరి వాళ్ళను చేసి పోయాడు' అంటారు.

పిల్లలు పెరిగి పెద్దవాళ్ళయ్యాక పెళ్ళిళ్ళు చేసి, సంసార జీవితం సార్థకం చేసుకున్న పెద్దమనిషి ప్రాణాలు విడిస్తే, 'మహానుభావుడు. సంపూర్ణ జీవితాన్ని గడిపి పోయాడు' అంటారు.

ఆఖరికి,

పూలపల్లకిలో వూరేగాలని, పూల బాటలో నడవాలని, భర్త అడుగు జాడల్లో నడవాలని కోటి కోర్కెలతో ఆశల పల్లకి ఎక్కివచ్చే కన్నెపిల్ల కోటి రూకల కట్నంతో కన్నవారిని వదిలి అత్తమామలను చేరితే, మరో కోటి రూకల కోసం కట్టుకున్నవాడు, అత్తమామలతో చేరి చావుపల్లకి సిద్ధం చేస్తే 'అయ్యో పాపం! ఆ పిల్లకు ఎంత కష్టమొచ్చిందో? ఆత్మహత్య కేసుకుని చచ్చిపోయింది' అంటారు.

(నోటాబెన్ని: చంపేసినా సరే, దయచేసి ఎవరూ అలా అనకూడదని విజ్ఞప్తి చేసుకుంటున్నాను ప్లీజ్!)

మరి,

కాసుకు కొరగాని కిరాయి సైనికుడయినా సరే, యుద్ధంలో చనిపోతే, 'చచ్చాడ'ని ఎందుకనరు యీ అమాయకులు?

'దేశం కోసం అసువులు బాసాడు' అంటారు.

'ఆత్మబలిదానం చేశాడు' అంటారు.

'దేశం కోసం ప్రాణత్యాగం చేశాడు' అంటారు.

యిదే యిదే యిప్పటి వరకు నాకు తెలియదు.

యిదే యిదే తెలుసుకోవాలని వుంది ఎప్పటివరకైనా.

–ఎస్.వేణుగోపాల్

తప్పి ఇద్దరూ సైకిల్‌తో సహా రోడ్డు పక్కనున్న పొలంలో గడ్డివాములో వెళ్ళిపడ్డారు. "మేకింగ్ ఇట్ .... హే స్టాక్' అంటే ఇదేనన్నమాట" అంటూ తను ఆ వాములోనే తన మీదకు దొర్లింది.

ఆ తర్వాత సైకిలు తవ్వల్లో దాచి, లంక వరకు ఈదుకెళ్ళి అక్కడ ముందే చెప్పినట్టు రాసకేళి వడిపి తిరిగి వచ్చేసరికి తుప్పల్లో ముల్లు గుచ్చుకుని, సైకిల్ పంచరయింది. దాన్ని తోసుకెళ్ళి, రిపేరు చేయించి వనజ ఇల్లు చేరేసరికి బాగా ఆలస్యమయింది ఎంత స్పీడుగా తొక్కినా. ఇంట్లో చివాట్లు తిని, భయపడి ప్రేమ వ్యవహారం మానేస్తుందేమోననుకున్నాడు.

ఏమీ మానలేదు. నాలుగు రోజులు పోయాక "అవునూ మీ రూమ్మేటు ఊరెడుతున్నాడన్నావుగా. మనం హాయిగా నీ రూంలోనే కలిస్తే పోలా?" అంది. "మగాళ్ళ హాస్టల్లోకి ఆడపిల్లల్ని ఎలా రానిస్తారు? పట్టుబడితే ఇద్దర్నీ డిబార్ చేస్తారు. రిసెప్షన్లోనే పట్టుబడతాం."

"అయితే ఓ పని చెయ్యి. నువ్వు సరిగా ఏడు గంటలకి హాస్టల్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేసేయి. నేను చీకట్లో రిసెప్షన్ దాటుకుని నీ రూమ్ చేరుకుని మంచం కింద దాక్కుంటా. ట్రాక్ సూట్ వేసుకుని వస్తా. చీకటే కదా మగాడనుకొంటారు. అయిదు నిమిషాల తర్వాత మెయిన్ ఆన్ చేసేసి రూము కొచ్చేయి.

అలాగే కుదిరింది. అంతా అయిపోయాక అప్పుడు తోచింది– 'క్రిందకు దిగడం ఎలా?' అని. "మళ్ళీ మెయిన్ ఆఫ్ చేస్తే అనుమానం రావచ్చు. ట్రాక్ సూట్‌లోనే ఉన్నానుగా, కిటికీలోంచి పైపు పట్టుకుని కిందకు జారతానులే" అంది వనజ. అంత సాహసమూ చేసింది.

మర్నాడు అడిగింది. "మీ రూమ్మేటు తిరిగి ఎప్పుడొస్తాడట?" "వాళ్ళ ఫాదర్ బెడ్ రిడెన్ అయ్యారట. పది రోజులు పట్టవచ్చు" "అయితే అన్ని రోజులూ మనమూ బెడ్ రిడెన్ అవుదాం. రోజూ కరెంటు ఆఫ్ చెయ్యక్కర్లేదులే. నిన్న జాగ్రత్తగా చూశా. నీ రూమ్ పక్కకు చెట్టు కొమ్మ ఒకటి పొడుచుకు వచ్చింది. చెట్టెక్కి వస్తా. కిటికీ తెరిచి ఉంచు. లోపలికి దూకేస్తా" అంది వనజ. తను వారించబోయేడు ఏదైనా ప్రమాదం జరవచ్చునంటూ. "రిస్కు తీసుకోనిదే రంజు లేదు నాధా" అంటూ తను కొట్టిపారేసింది.

రూమ్మేటు తండ్రి పోవడంతో మొత్తం నెల్లాళ్ళ పాటు అతను లేడు. ఆ నెలరోజులూ తామిద్దరం అనుభవించిన సుఖాలు జన్మంతా తలవుకు వచ్చేవి. ఒకనాడు జరిగిన సంఘటన మరీనూ– ఆ వేళ టెన్నిసు డ్రెస్ వేసుకుని వచ్చేసింది. తను తొందరపడడంతో బట్టలు పాడయ్యేయి. తిరిగి వెళ్ళేటప్పుడు ఆ లాగుతో వెళ్ళడం ఎలా? తన లాగూ ఇచ్చాడు. సరిపోయింది కానీ ఆమె జఘనం సైజు పెద్దది కావడంతో వెనకాల బాగా టైట్‌గా కనబడింది. వెళ్ళిపోదామని ఆమె కిటికీ అంచు ఎక్కేటప్పుడు ఆ దృశ్యం తనను రెచ్చగొట్టింది. రెండు చేతులా వాటిని పట్టుకుని వెనక్కి గుంజుకున్నాడు. ఆలస్యమయిపోతోందని అడ్డపడలేదు వనజ. సయ్యాటకు మళ్ళీ సై అంది.

మర్నాడే తెలిసింది. వాళ్ళ నాన్నగారికి బదిలీ అయిందని పెళ్ళి సంగతి తేల్చమని గట్టిగా అడిగింది తనను. తనకు బాగా తెలుసు కులాంతల వివాహానికి ఇంట్లో ఒప్పకోరని. ఎదిరించి బయటకు వద్దామా అనుకున్నాడు కానీ ఇంట్లో ఒప్పకోరని. ఎదిరించి బయటకు వద్దామా అనుకున్నాడు కానీ చదువే ఇంకా పూర్తి కాలేదు. ఉద్యోగం దొరికి నిలదొక్కుకోవడం అయిదేళ్ళ మాట. అప్పటిదాకా వనజ ఆగగలదా? ఆగనంది. ప్రేమికుల భాష మాట్లాడింది. డబ్బు ముఖ్యం కాదంది. తను ఒప్పకోలేదు. కోపం కొద్దీ వేరే ఊరెళ్ళాక ఉత్తరాలు కూడా రాయలేదు తనెంత బ్రతిమాలినా. ఏడాదిన్నర తర్వాత పెళ్ళి శుభలేఖ మాత్రం పంపింది. 'నాకేం లోటు రాలేదు తెలుసా' అని చెప్పడానికేమో! తను డిగ్రీ పూర్తి చేయలేకపోయాడు. చివరికి స్పోర్ట్స్‌మన్ కోటాలో ఓ చిన్న ఉద్యోగం దొరికింది.

* * *

వనజ తనను క్షమించలేదని తనకు తెలుసు. అవకాశం వచ్చినప్పుడు పగ తీర్చుకునే తెగువ కూడా ఆమెకుందని తెలుసు. ఆమె కంటే ముందే తను ఏదో ఒకటి చెయ్యాలి. ముందు వాళ్ళని ఇంట్లోంచి ఖాళీ చేయించాలి. అప్పుడు భార్యను కలిసే అవకాశాలు తగ్గిపోతాయి.

ఇంటివాడిని వెళ్ళి కదలేశాడు 'పడమటి వైపు వాటాలో వాళ్ళు అదోరకం మనుషులండీ' అన్నాడు. 'ఏం? అద్దె బాగానే ఇస్తారుగా. ఈ మధ్యే చేరారు కూడా' అన్నాడాయన. ఆయన లాభం లేదు. వేరే మార్గం చూడాలి. వనజ మొగుడు సినిమా వాళ్ళకి ఫైనాన్స్ చేస్తుంటాడుగా. చాలామంది సినిమావాళ్ళు అతనింటికి వస్తుంటారు వాళ్ళ ద్వారావే ఏదైనా చేయాలి.

* * *

వారం రోజుల తర్వాత వనజా వాళ్ళింటికి ఓ వర్ధమాన హాస్యనటుడు వచ్చాడు. కాంప్లెక్సులో అందరూ చూడడానికి వచ్చారు. అతనంటే

ఆమె నవ్వింది
హృదయాన్ని గాయం చేస్తూ
ప్రేమించలేదని

పడగ విప్పింది పగ
కాటుకి
విలవిల్లాడింది ప్రాణం

క్షణిక సుఖం
మోయించింది
గర్భరూపంలో నవమాసాలు



మారాం
మరపు
లాలిపాట

కుప్పతొట్టిలో ఎంగిలాకు
దారిద్ర్యాన్ని గుర్తు చేస్తూ
ఆకలి

వెలిసింది శోకం
ఆయువు తైలం నిండుకుంది
దీపం ఆరిపోయింది

—మారగాని రాంబాబు

ఈశాన్యం వాటాలో లలిత పడి ఛస్తుందని తెలిసి రఘునాథ్ ఆమెను వెంటబెట్టుకు వెళ్లాడు. హాస్యనటుడు తమాషాగా మాట్లాడ్డానికి తెగ ప్రయత్నిస్తున్నాడు. రఘునాథ్ నవ్వుతూనే "మా లలితను హీరోయిన్‌గా తీసుకోకూడదూ" అన్నాడు.

హాస్యనటుడు "ఇంత అందమైన అమ్మాయిని హీరోయిన్‌గా తీసుకుంటే నా పక్కనే తీసుకుంటాను. ఏదీ భావి హీరోయిన్‌గారూ, ఓ షేక్ హాండ్ ఇచ్చి ఆటోగ్రాఫ్ ఇవ్వండి" అంటూ చేయిచాచాడు. ముసిముసి నవ్వులు నవ్వుతూనే లలిత షేక్ హేండ్ ఇచ్చింది.

గంటసేపట్లోనే ఆ వార్త లలిత తల్లి కాంతమ్మ గారికి చేరింది. అసలే గయ్యాళి. విరుచుకుపడింది. "ఇది సంసార్లుండే కొంప. సినిమా మేళాన్నంతా తీసుకొచ్చి పిల్లల్ని పాడు చేస్తున్నారు వీళ్ళు. వీళ్ళ చేత కొంప ఖాళీ చేయించేదాకా నిద్రపోను" అని అరిచింది.

అన్నంత పనీ చేసింది వారం తిరక్కుండా. కాంతమ్మ నోటి ధాటికి ఇంటాయన కూడా బెదిరాడు. వనజా వాళ్ళను ఖాళీ చేయమన్నాడు.

సామాన్లు 'పాక్' చేసి భర్త ట్రక్ తేవడానికి వెళ్ళినపుడు వనజ ఓ కుర్రాడి ద్వారా రఘునాథ్‌కి కబురు పంపించింది.

"ఇక్కడికి వచ్చాక నేను నీతో మాట్లాడలేదు. ఇలా జరుగుతుందని ఊహించే లలితనానాడు వెంటబెట్టుకు వచ్చావు కదూ" అనడిగింది అతను రాగానే.

రఘునాథ్ తలూపాడు మౌనంగా. ఆమెను దబాయించే శక్తి లేదతనికి. "ఎందుకిలా చేశావ్! మన వ్యవహారం గురించి మీ ఆవిడకు చెప్తానని భయపడ్డావా?" అనడిగింది తనే.

రఘునాథ్ ఏమనగలడు? మళ్ళీ తలూపడం తప్ప.

"ఒక విషయం తెలుసుకో. తన ఎఫైర్స్ గురించి మగవాడు గొప్పగా చెప్పుకుంటాడు కానీ, ఆడది చెప్పుకోదు. సంఘం ఏమంటుందోనన్న భయం వల్ల అని కాదు. తనకు వచ్చినది తన దగ్గరే ఉంచుకునే స్వభావం స్త్రీది- మనం గడిపిన ఆ రోజులు నా జీవితంలోనే స్వర్ణ ఘడియలు. తలచుకుంటేనే ఒళ్ళు పారవశ్యం చెందుతుంది. దాని గురించి ఇంకొకరికి చెప్తే వాళ్ళు విని ఆనందించినా నాకిష్టం ఉండదు, కలకాలం. ఐయామ్ పొజెసివ్ ఆఫ్ మై ఫీలింగ్స్ ఈవెన్. నువ్వు అనవసరంగా భయపడ్డావు. నీ మీద కోపం ఉంది. నిజమే. అందుకే మాట్లాడలేదు. నా గురించి మా ఆయనకు నువ్వేదైనా చెబితే కల్పించి చెబుతున్నావని ఆయనకు నచ్చ చెప్పేదానిని. ఒకే కాంప్లెక్సులో ఉంటే ఒకరినొకరు చూసుకుంటూ గతస్మృతులు నెమరువేసుకునే వాళ్ళం. ఆ అవకాశం లేకుండా చేశావు" అంది వనజ ఉద్వేగంగా.

రఘునాథ్ కళ్ళ నుండి నీళ్ళు కారుతున్నాయి. వచ్చి చేతులు పట్టుకున్నాడు. "వనజా, నాది తప్పే క్షమించావను" అన్నాడు.

వనజ అతని కళ్ళు తుడిచింది. నవ్వింది. "ఇలా కాదు, టెన్నిస్ లాగూ, బనీనూ వేసుకొచ్చి ముద్దుపెట్టుకొంటేనే క్షమిస్తాను. నావీ లోపల్నుంచి తెస్తాను లోపల. త్వరగా రా నాథా మా ఇంకో నాథుడు వచ్చేస్తారు" అంది చిలిపిగా.

రఘునాథ్ పరుగున వెళ్ళి పరుగున వచ్చాడు, పాత వనజ ప్రత్యక్షమయింది. ఇద్దరూ టెన్నిసు యూనిఫామ్‌లో ఒకర్నొకరు గాఢంగా ముద్దాడే సమయంలోనే రఘునాథ్ భార్య ఉమ వారిని చూడడం జరిగింది.

ఇదీ రఘునాథ్ కథ



## రచయిత మాటలు...

నేను కాలపురుషుణ్ణి. ఇన్నాళ్ళుగా మీకు కథలు చెప్తూ వచ్చినవాణ్ణి. ప్రస్తుతానికి సెలవు తీసుకుంటున్నాను. నేను కథలు చెప్తున్నంతకాలం అనేక రకాల అభిప్రాయాలు వెలువడ్డాయి. 'సాధారణంగా ఎవరూ స్పృశించని సమస్యల గురించి చర్చించారు కాబట్టి ఇవి స్త్రీవాద కథలు' అన్నారు కొందరు. 'అబ్బే, కొందరు స్త్రీల వల్ల పురుషులు పడే అవస్థల గురించి రాశారు కాబట్టి పురుషవాద కథలు' అన్నారు కొందరు. 'వయసులో వున్నవాళ్ళకే శృంగార కథలు పరిమితమయ్యే ఈ రోజుల్లో వయసు మళ్ళినవారి గురించి కూడా రాశారు కాబట్టి ఇవి వారి కథలు కూడా' అన్నారు మరికొందరు. 'స్త్రీల అంగాంగ వర్ణన అతితక్కువగా వున్న వింత శృంగార కథలివి' అని కొందరూ, 'సాధారణంగా ముసలి మొగుడూ పడుచుపెళ్ళాం, కన్నెపిల్ల వయసుకాడి వలలో పడడం వంటి సబ్జెక్టులు చదివి చదివి బోరుకొట్టి వున్నాం కాబట్టి ఈ నిజమైన అడల్ట్ కథలను ఆదరించాం' అనీ కొందరు అన్నారు. 'ఇదంతా హంబగ్, ఇవన్నీ వట్టి బూతు కథలు' అని కొట్టిపారేసినవారూ వున్నారు.

ప్రకృతి శక్తులు బలీయమైనవని అందరికీ తెలుసు. దాన్ని ఎదిరించి నిలవగలిగిన వారెందరు? అందులో కొందరైనా పరాజితులవుతారు. సమస్యలు కొనితెచ్చుకుంటారు. కుటుంబ పరిణామ క్రమంలో అనేక మార్పులు జరిగి ఒక పురుషుడు, ఒక స్త్రీ కలిసివుండే విధానమే మేలైనదిగా నిరూపించబడింది. కానీ ఆ భాగస్వామ్యం కుదురుగా నడవాలంటే ఒకరినొకరు అర్థం చేసుకోవాలి, ఇష్టాయిష్టాలు గమనించాలి. సాధ్యమైనంతవరకు సమాధానపడాలి. అలా కాకపోతే ఏమవుతుందో ఈ కథలు చెప్పాయి.

నీతులు నీతులుగా చెప్తే తలకెక్కవు. గతి తప్పితే, నీతి తప్పితే పరిణామం ఏమవుతుందో చెబితేనే మనసులో నాటుకుంటుంది. తప్పులనే ధోరణి తనలోను, తన వారిలోను తలెత్తుతోందని అనిపిస్తే, పరిష్కారం తన చేతిలో వుంటే పరిస్థితి విషమించకముందే మేలుకోవచ్చు.

ఈ కథల్లో కనబడిన వారందరు మధ్యతరగతి, అందునా లోయర్ మిడిల్‌క్లాస్‌కు చెందినవారు. అన్ని ముఖ్య పాత్రల్లోను పోలిక వుంది. పేర్లు 'ర' అనే అక్షరంతో ప్రారంభమవడం ఒకటే కాదు. వీరెవరూ స్వతహాగా చెడ్డవారు కాదు, క్షణికమైన ఆవేశానికి లొంగినవారు కారు, బుర్రపెట్టి ఆలోచించి లాజికల్‌గా నిర్ణయాలు తీసుకున్నవాళ్ళే. అయితే వీరిలో తేడా కూడా వుంది. కొందరి ఆలోచనలు ఆచరణలో విఫలం అయ్యేయి- కొందరు తమను తాము కంట్రోలు చేసుకోగలిగేరు. కొందరు చేసుకోలేకపోయారు.

కథలు చెప్పేటప్పుడు మీ శరీరాలను కాదు, తలలను వేడెక్కించడమే నా ధ్యేయం. అందుకే నే చూసిన దృశ్యాలన్నీ మీకు చెప్పలేదు. ఇద్దరు వ్యక్తుల మధ్య సాన్నిహిత్యం ఎటువంటి ఘట్టాల్లో ఏర్పడగలదో హెచ్చరించడానికి మాత్రం కొన్ని సంఘటనలను చెప్పాను. సంఘటనల కంటే వాటికి దారితీసిన పరిస్థితుల గురించి ఆలోచించడమే ముఖ్యం. ఆపై మీ ఇష్టం. మీ అభిరుచి. ఈ జ్ఞాన శృంగార రసనిధి నుంచి చేదుకొన్నవారికి చేదుకొన్నంత.